దేశానికి దిక్సూచి అంబేడ్కర్

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. అంబేడ్కర్ ఆలోచనలు అందరికీ అనుసరణీయమని, దేశానికి దిక్సూచి అయిన అంబేడ్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ప్రజలకు హక్కులను కల్పించిన గొప్ప వ్యక్తి అంబేడ్కర్ అని కొనియాడారు.

- సాక్షి నెట్‌వర్క్


కురవి: అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాంచంద్రునాయక్


బయ్యారం: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య, సీఐ రవికుమార్


మహబూబాబాద్ అర్బన్: ప్రతిజ్ఞ చేస్తున్న బీజేపీ నాయకులు


మహబూబాబాద్: అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న డీపీఆర్వో రాజేంద్ర ప్రసాద్


కురవి: సీరోలు మండలం ఉప్పరిగూడెంలో పాల్గొన్న ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు నెహ్రూనాయక్


నెహ్రూసెంటర్: నివాళులర్పిస్తున్న ఆర్టీసీ డీఎం శివప్రసాద్, ఉద్యోగులు


పెద్దవంగరలో..


మహబూబాబాద్ అర్బన్: అంబేడ్కర్ జయంతి సందర్భంగా బైక్‌ర్యాలీ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యేలు


గూడూరు: నివాళులర్పిస్తున్న నాయకులు


గార్ల: నివాళులర్పిస్తున్న అధికారులు, నాయకులు


మరిపెడలో..


మహబూబాబాద్ రూరల్: నివాళులర్పిస్తున్న ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్, తదితరులు


కేసముద్రంలో..


డోర్నకల్: ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో..


చిన్నగూడూరు: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎస్సై ప్రవీణ్ కుమార్


దంతాలపల్లి: కేక్ కట్ చేస్తున్న చిన్నారులు


కొత్తగూడలో..


తొర్రూరు రూరల్: వెలికట్టలో..


నర్సింహులపేట: పెద్దనాగారంలో..


నెల్లికుదురు: మండల కేంద్రంలో..

క్లుప్తంగా

దుర్గమ్మ ఆలయానికి రూ.2లక్షల విరాళం



కేసముద్రం: మున్సిపాలిటీ పరిధిలోని బ్రహ్మంగారితండాలో నూతనంగా నిర్మిస్తున్న దుర్గమ్మ ఆలయానికి, ఆత్మచైర్మన్ పోలెపల్లి నెహ్రూరెడ్డి, కేసముద్రంస్టేషన్ మాజీ సర్పంచ్ జాటోత్ సుజాతహరీశ్‌నాయక్ దంపతులు కలిసి దుర్గామాత విగ్రహం, పూజా సామాగ్రి కోసం రూ.2,00,016 విరాళాన్ని సోమవారం అందజేశారు. మాజీ ఎంపీటీసీ గుగులోతు సునీతవీరు నాయక్ దంపతులు మైక్‌సెట్‌ను అందజేశారు. అనంతరం విరాళాలు అందజేసిన దాతలను సన్మానించారు. కార్యక్రమంలో బానోతు బాలునాయక్, గుగులోతు భద్రు, వెంకన్న, గుగులోతు రమేశ్, సుమన్ పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి రూ.లక్ష..



కురవి: కేసముద్రం మండల కేంద్రానికి చెందిన తిరుపతిరెడ్డి కుమారుడు ఈరసాని కార్తీక్ రాజారెడ్డి కురవి మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయ అభివృద్ధికి రూ.లక్ష చెక్కును ఆలయ ఈఓ సత్యనారాయణకు సోమవారం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొర్ను రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

డోర్నకల్: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు చీమ శ్రీనివాసరావు డిమాండ్ చేశాడు. తెలంగాణ ఉద్యకారుల ఫోరం ఆధ్వర్యంలో చేపట్టిన బస్సు యాత్ర సోమవారం డోర్నకల్ చేరుకోగా స్థానిక బైపాస్ రోడ్డులో అమరవీరుల స్థూపం వద్ద ఫోరం ప్రతినిధులు అమరవీరులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఫోరం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోతు జ్యోతిరెడ్డి, నాయకులు కిట్టు, రామారావు, బోడ రమేశ్, అజ్మీర పర్శానాయక్, గౌస్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ చిత్రపటం ఊరేగింపు



గార్ల: అంబేడ్కర్ ఆశయాలను సాధించాలని కోరుతూ అంబేడ్కర్ చిత్రపటాన్ని రిక్షాపై పెట్టి గార్ల పురవీధుల్లో వినూత్న రీతిలో ఊరేగింపు నిర్వహించారు. ఈ ప్రదర్శనను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకుడు కందునూరి శ్రీనివాసరావు, మండల కార్యదర్శి అలువాల సత్యవతి, ఈశ్వర్‌లింగం, అంబటి వీరస్వామి, పెద్దవెంకటేశ్వర్లు, నాగమణి పాల్గొన్నారు.

రూ.25వేల ఆర్థికసాయం

కేసముద్రం: ఇనుగుర్తి మండలంలోని అయ్యగారిపల్లి గ్రామానికి చెందిన జి.వెంకన్న అనే వ్యక్తి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. ఈమేరకు 1986–87 ఎస్సెస్సీ బ్యాచ్‌కి చెందిన పూర్వవిద్యార్థులు కలిసి రూ.25వేలను, 50కేజీల బియ్యంను సోమవారం బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో వద్దిరాజు చంద్రప్రకాష్, గంజి శ్రీనివాస్‌రెడ్డి, కన్నసాం బయ్య, పరుపాటి వెంకన్న, బేతమళ్ల భారతి, శ్యామ్, విజయ్, గండు రమేశ్ పాల్గొన్నారు.

రూ.26వేలు..

కురవి: మండలంలోని మోద్గులగూడెం గ్రామంలో గాడిపల్లి రమేశ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం మృతుడు రమేశ్‌తో చదువుకున్న 1997–98 బ్యాచ్ పదోతరగతి మిత్రులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి, రూ.26వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో మిత్రులు విజయలక్ష్మి, మాధవి, ముంతాజ్, వేణు, షేక్ సలీం, కొత్త వీరన్న, శ్రీను, బాలు పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి చర్యలు

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని హనుమంతునిగడ్డలో గల అతి పురాతన, సుప్రసిద్ధ చరిత్ర కలిగిన హనుమాన్ దేవాలయాన్ని నూతనంగా నిర్మాణం చేపడతామని వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, మార్వాడీ యువ మంచ్ బాధ్యులు మదన్ గోపాల్ లోయ అన్నారు. హనుమాన్ ఆలయ సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తమ పూర్వీకులు ఆలయంలో ధూపదీప నైవేద్యాల సేవలు చేశారని తెలిపారు. వారిని అనుసరిస్తూ మార్వాడీ యువ మంచ్ ఆధ్వర్యంలో త్వరలోనే నూతన ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేసి ఏడాదిలోగా పునర్నిర్మాణం పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఎవరూ చందాలు, విరాళాలు ఇవ్వకూడదని విజ్ఞప్తి చేశారు. ఆలయ నిర్మాణం పూర్తిగా మార్వాడి యువ మంచ్ నిధులతోనే నిర్మిస్తామని తెలిపారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్మాలి

- ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్

చిన్నగూడూరు/నర్సింహులపేట/దంతాలపల్లి/కురవి: రైతులు పండించిన ధాన్యాన్ని దళారులను ఆశ్రయించి మోసపోకుండా కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్మాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రునాయక్ అన్నారు. సోమవారం మండలంలోని జయ్యారం, ఉగ్గంపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం తరుగు పేరుతో క్వింటాకు 10కిలోల ధాన్యాన్ని దోచుకుందన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు, డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కమలాకర్, ఎస్సై ప్రవీణ్ కుమార్, నాయకులు పాల్గొన్నారు.

భూ మాతతో సమస్యలు పరిష్కారం

మరిపెడ రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూ మాతతో రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. సోమవారం ప్రభుత్వం


చిన్నగూడూరు: జయ్యారంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ప్రారంభిస్తున్న భూ మాత కార్యక్రమాన్ని మండలంలోని గిరిపురం రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎమ్మెల్యే వీక్షించారు.

అంబేడ్కర్ విగ్రహం ఆవిష్కరణ

అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. సోమవారం అంబేడ్కర్ జయంతి సందర్భంగా మరిపెడ మండలం బుర్హాన్‌పురం, తాళ్లఊకల్ గ్రామాల్లో అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాలను ఎమ్మెల్యే ప్రారంభించారు.

కేంద్ర ప్రభుత్వ కుట్రలను ప్రజలకు వివరించాలి

- ఎమ్మెల్యే కోరం కనకయ్య

బయ్యారం: రాజ్యాంగాన్ని దెబ్బతీసే విధంగా కేంద్ర ప్రభుత్వం పన్నుతున్న కుట్రలను ప్రజలకు వివరించాలని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కాంగ్రెస్ పార్టీ శ్రేణులను కోరారు. పార్టీ జాతీయ కమిటీ పిలుపు మేరకు సోమవారం బయ్యారంలోని కోదండ రామచంద్రస్వామి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పార్టీ పిలుపు మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంను గ్రామగ్రామాన ప్రదర్శనలు, సదస్సులతో నిర్వహించాలన్నారు. ఈ సదస్సులు, ప్రదర్శనల్లో కేంద్ర ప్రభుత్వ విధానాలను వివరించటం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

తోపాటు స్వాతంత్ర్య సమరయోధులను సన్మానించాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డితోపాటు నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

లంబాడీలను ఎస్టీ జాబితానుంచి తొలగించాలి

కొత్తగూడ: లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించిన తరువాత వర్గీకరణ చేపట్టాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జాతీయ అధ్యక్షుడు దాట్ల నాగేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. సోమవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్టీ వర్గీకరణ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని, లంబాడీలు అసలు ఎస్టీలు కాదనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. వర్గీకరణకు ముందు జ్యుడీషియల్ కమీషన్ ఏర్పాటు చేసి వర్గీకరణ చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిద్దబోయిన భాస్కర్, చంద్రయ్య, సుధాకర్, లక్ష్మినర్సు, భూమయ్య, రామస్వామి, మహేష్ పాల్గొన్నారు.

నేడు ముఖ్తార్‌పాషా స్థూపం ఆవిష్కరణ

బయ్యారం: మండలంలోని కొత్తపేటలో న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యుడు ముఖ్తార్‌పాషా నిర్మించిన స్మారకస్థూపంను మంగళవారం ఆవిష్కరించనున్నారు. పార్టీ శ్రేణులు అన్ని ఏర్పాట్లు చేశారు. కొత్తపేటలో స్థూపావిష్కరణ అనంతరం బయ్యారంలో ప్రదర్శన, సభను నిర్వహిస్తున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య సోమవారం తెలిపారు.

ఆత్మ చైర్మన్‌గా నల్లు సుధాకర్ రెడ్డి!

కురవి: మరిపెడ ఆత్మ చైర్మన్‌గా కురవి మండలం అయ్యగారిపల్లి గ్రామానికి చెందిన నల్లు సుధాకర్ రెడ్డిని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్ గత కొన్ని రోజుల క్రితం సిఫారసు చేశారు. చైర్మన్‌గా ఉత్తర్వులు సైతం అందినట్లు సమాచారం.

వసతి గృహానికి చేరిన వంట గిన్నెలు

దంతాలపల్లి: మండలం పెద్దముప్పారం గ్రామంలో ఎస్సీ బాలుర వసతి గృహానికి వంటగిన్నెలు, 65 పరుపులు సోమవారం చేరాయి. దీంతో ప్రజలల్లో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మూడు రోజుల క్రితం వసతి గృహం నుంచి వార్డెన్ వాటిని తరలించినట్లు చెబుతున్నారు. ఎందుకు తరలిస్తున్నారని ప్రజలు అడగగా గిన్నెలకు చొట్ట పడిందని, వాటిని బాగు చేయించడం కోసం తీసుకెళ్తున్నట్లుగా చెప్పాదన్నారు. అసలు వసతి గృహం సామగ్రి తరలించవచ్చా, ఒకవేళ తరలించడానికి ఉన్నతాధికారులు ఆదేశాలు ఇచ్చినట్లయితే ఆ ఆదేశాలు చూపించాలని కోరుతున్నారు.

అంబేడ్కర్ విగ్రహానికి వినతి

మహబూబాబాద్ అర్బన్: నూతన వక్ఫ్‌బోర్డు చట్టం ముస్లింల ప్రాథమిక హక్కులకు, రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలుగుతుందని జిల్లా వక్ఫ్ బోర్డు పరిరక్షణ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ మహమ్మద్ ఇక్బాల్ అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా సోమవారం అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.

చెట్టును ఢీకొట్టిన కారు.. ఒకరి మృతి



గార్ల: ముగ్గురు యువకులు కారులో ఓ శుభకార్యానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో అతివేగంగా వస్తూ చెట్టును ఢీకొనగా కారులో ఉన్న ఇద్దరికి తీవ్రగాయాలు కాగా, ఒకరు మృతి చెందిన సంఘటన సోమవారం తిర్లాపురం గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. 108సిబ్బంది కథనం ప్రకారం వివరాలు.. గార్ల మండలం తిర్లాపురం గ్రామానికి చెందిన మట్టిపాక శివ(23), పీక్లీతండాకు చెందిన గూగులోత్ ప్రకాశ్, మహబూబాబాద్ మండలం ఈదుల పూసపల్లి గ్రామానికి చెందిన నరిగె శ్రీకాంత్‌లు మిత్రులు. ఈ ముగ్గురు కలిసి గార్ల నుంచి పోచారం గ్రామంలోని ఓ శుభకార్యానికి వెళ్లి వస్తున్నారు. శివ స్వగ్రామమైన తిర్లాపురం గ్రామ సమీపంలోకి చేరుకోగానే వేగంగా వెళ్తున్న కారు చెట్టును బలంగా ఢీకొట్టింది. పక్కనున్న లోయలో పడి కారు నుజ్జునుజ్జయింది. ఈ ఘటనలో కారులో బెలూన్స్ ఓపెన్ అవడంతో ముగ్గురిలో శివ అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. మిగతా ఇద్దరు ప్రకాష్, శ్రీకాంత్‌లకు సైతం తీవ్రగాయాలయ్యాయి. శివ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో 108లో మహబూబాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శివ సోమవారం రాత్రి మృతి చెందాడు.

తుమ్మచెట్ల వేలం

దంతాలపల్లి: మండల కేంద్రంలోని చిన్నచెరువులో ఉన్న తుమ్మచెట్లను సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో రూ.65వేలకు వేలం వేశారు. ఈసందర్భంగా కార్యదర్శి వెంకన్న మాట్లాడుతూ.. చిన్నచెరువులో నాలుగు వందల తుమ్మ చెట్లు ఉన్నాయన్నారు. కొంతకాలం నుంచి చెట్లు ఎండిపోతున్నట్లు తెలిపారు. దీంతో చెట్లను వేలంపాట వేయాలని తహసీల్దార్ ఆదేశించారన్నారు.

గడ్డివాము దగ్ధం

కేసముద్రం: ప్రమాదవశాత్తు నిప్పంటుకుని గడ్డివాము దగ్ధమైన సంఘటన మండలంలోని ఇంటికన్నె గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గడ్డి సాంబయ్య అనే రైతు తన 5ఎకరాల గడ్డిని వామిగా పేర్చాడు. రాత్రి సమయంలో నిప్పంటుకోవడంతో, మంటలు వ్యాపించాయి. గమనించిన చుట్టుపక్కల ఉన్నవారు బిందెలతో నీళ్లను చల్లినప్పటికీ మంటలు చల్లారలేదు. ఇంతలో అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటలను ఆర్పేశారు.

ప్రపంచ సుందరి పోటీలను రద్దుచేయాలి

గార్ల: హైదరాబాద్‌లో జరిగే ప్రపంచ సుందరీ పోటీలను వెంటనే రద్దు చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కె.కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం గార్లలో జరిగిన ఐద్వా మండల కమిటీ సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రపంచ సుందరీ పోటీల్లో మహిళల అర్ధనగ్న ప్రదర్శనతో మహిళల ఆత్మగౌరవం దెబ్బతింటుందన్నారు. కార్పొరేట్ సంస్థలు విదేశీ సంస్కృతిని సంప్రదాయమైన భారతదేశంలో ప్రవేశపెట్టి మహిళలను వ్యాపార వస్తువులుగా చేసేందుకు ఈ పోటీలు నిర్వహిస్తున్నారని ఆమె మండిపడ్డారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి అలువాల సత్యవతి, రమ, మౌనిక, సుజాత, లక్ష్మి, కమల పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కవిత

పార్టీ మారిన వారిని తీసుకునేది లేదు

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు కవిత, మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

దంతాలపల్లి/నర్సింహులపేట: బీఆర్ఎస్ ప్రభుత్వంలో పది సంవత్సరాలు పదవులు అనుభవించి, అధికారం పోగానే పార్టీ మారిన నాయకులను మళ్లీ పార్టీలోకి తీసుకునే ప్రసక్తే లేదని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు కవిత, మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ న్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు. ఈనెల 27న ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్ఎస్ వార్షిక సభకు నియోజకవర్గం నుంచి 10వేల మందిని తరలించాలన్నారు. ఇప్పటి నుంచి ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని గుర్తు చేశారు. పార్టీ మారకుండా ఉన్న వారే వచ్చే రోజుల్లో పార్టీకి హీరోలు అని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహించిన బీఆర్ఎస్‌కు 100 సీట్లు వస్తాయన్నారు. అతి తొందరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగిపోవడం ఖాయమని వారు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ధర్మారపు వేణు, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర రెడ్డి, మండల రైతు సమన్వయ మాజీ కోఆర్డినేటర్ మల్లారెడ్డి, నాయకులు నాయిని శ్రీనివాస్‌రెడ్డి, వీరబోయిన కిశోర్, అంకం సోమేష్, గౌతం రెడ్డి పాల్గొన్నారు.


దంతాలపల్లి: సభ వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న కవిత, రెడ్యానాయక్

ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలి


మాట్లాడుతున్న రమేశ్

గార్ల: విద్యార్థుల ప్రవేశాల టార్గెట్‌ను ఉపాధ్యాయులకు విధించే ఆలోచనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి.రమేశ్ డిమాండ్ చేశారు. సోమవారం గార్ల జిల్లా పరిషత్ హైస్కూల్లో జరిగిన సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల ప్రవేశాల టార్గెట్‌ను ఉపాధ్యాయులపై విధించడం ప్రభుత్వానికి తగదన్నారు. పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించడానికి ఉపాధ్యాయులు కృషి చేస్తారని, ప్రభుత్వం సైతం తమవంతు పాత్రను పోషించాలన్నారు. ఉపాధ్యాయులకు పదోన్నతులు ఈ వేసవి సెలవుల్లో ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు యాదగిరి, జి బాలాజీనాయక్, కొండ హనుమంతు, వెంకట్‌రెడ్డి, సంతు, రామనాథం, వెంకటస్వామి, ప్రవీణ్, సామా, వెంకటేశ్వర్లు, కన్నయ్య పాల్గొన్నారు.

17న ఎస్టీ వర్గీకరణపై బహిరంగ సభ


వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

నెహ్రూసెంటర్: రాష్ట్రంలో ఎస్టీ వర్గీకరణ ప్రక్రియ చేపట్టి ఎస్టీ సామాజికవర్గంలోని అందరికీ రాజ్యాంగ ఫలాలు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ అన్నారు. ఈనెల 17న ఇల్లెందులో జరగనున్న ఎస్టీ వర్గీకరణ కోసం నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని సోమవారం అంబేడ్కర్ సెంటర్‌లో వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్టీ వర్గీకరణ ద్వారానే ఎస్టీ సామాజిక వర్గంలోని ప్రజలందరూ మేలు జరుగుతుందని ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వల్లబు వెంకటేశ్వర్లు, యాప సీతయ్య, రాంచందర్ రావు, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ గుగ్గిళ్ల పీరయ్య, ముంజాల రాజేందర్‌గౌడ్, యాకుబ్, తదితరులు పాల్గొన్నారు.